
ఎక్కవలసిన
రైలు
ఇచ్ఛాపురపు రామచంద్రం

ఉన్నకోని అవాంతర మెదురై— అ సాయంత్రం యింటివద్దనే ఉండిపోవలసి వచ్చింది శ్రీనివాసరావ్‌కి.

పేకాటకు అలవాటు పడిపోయిన అ ప్రాణికి-యింట్లో క్షణం గడవడం బహు దుర్భరంగా ఉంది.

విశాలమైన క్లబ్బురూములో-పదిమంది మధ్య - మేఘాలవంటి సిగరెట్ పొగల నడుమ-ధనాన్నీ. అంతకంటె అమూల్య మైన కాలాన్నీ పణంపెడుతూ-జూదంలో గడపడం అనే అలవాటుని నర నరాలా జీర్ణింప జేసుకున్న శ్రీనివాసరావ్‌కి—

చిన్నగదిలో — చేయడానికే పనీ లేకుండా-ఒంటరితనంలో - కాలం గడవక పోవడంలో ఆశ్చర్యం అణుమాత్రమైనా లేదు.

నిజం చెప్పాలంటే—

శ్రీనివాసరావ్ నివాసం శ్రీ రామా క్లబ్.

అతని విద్య పేకాట.

వృత్తీ, వ్యావృత్తీ-అన్నీ అదే.

అతని పరిజ్ఞానం - పేక ముక్కలకు పరిమితం.

అతనికి బాగా తెలిసేవి - సీక్వెన్సు, ధంకా, రన్‌మోర్, ఆల్‌కౌంట్, కుదేలు .వగైరా సాంకేతిక పదజాలం.

అతనికి బాగా తెలియనిది-జీవితం.

అసలు తెలియనిది-కుటుంబం.

వృత్తిధర్మం కొందరిని అతిగా లొంగ దీసుకోడం మరీ అరుదుకాదు. అటువంటి వారి జీవితమూ, ఆలోచనలూ, సర్వస్వమూ ఆ వృత్తికే అంకితమై పోతాయ్. చివరన చూసుకుంటే ఫలితం - మంచిపేరు లేదా పిచ్చి-ఏదో ఒకటై వుంటుంది.

వృత్తికంటె వెయ్యిరెట్లు ఆకర్షణీయ మైనది వ్యసనం.

దీని ఆకర్షణలో పైశాచిక శక్తి విప రీతంగా ఉంటుంది.

మనిషిని వెనుదిరిగి చూసుకోనీయ కుండా-పూర్తిగా-ఊహలుసాగనీయకుండా ఉక్కిరి బిక్కిరి చేయగలిగే పట్టుదారాల ఉరిత్రాడు వ్యసనం.

వ్యసనపరులు సాధారణంగా జీవితం పట్ల గ్రుడ్డివారుగానే మిగిలిపోతారు. అలా కాకపోతే వాళ్ళకు బ్రతుకుపట్ల పుష్కలంగా ఉండేవి భ్రమలు. వొట్టి గాలిమేడల జీవితం అవుతుంది వారిది.

ఇన్నాళ్ళుగా-ఒకవిధమైన మైకంలో— జీవితం కళ్ళెంలేని గుర్రంలా పరుగులు తీస్తూంటే ఉదాసీనంగా ఊరుకునిచూస్తున్న శ్రీనివాసరావ్‌కి- ఇవాళ విషమ గడియలు ఎదురయ్యాయ్. ఏ జీవితానికైనా-ఎప్పుడో ఒకప్పుడయినా - యీ విషమ గడియల పోరుతప్పదు. ఎంత అదృష్టవంతమైన జీవితాన్నయినా కనీసం ఒక్కసారి పరీక్షా క్షణాలు పలుకరించి తీరుతాయ్. ఈసూత్రం నుంచి లక్కీ శ్రీనివాసరావ్‌కూడా తప్పించుకో లేక విషమ గడియలలో చిక్కు కున్నాడు. ఆశనిపాతంలా ఎదురయ్యాయి పరీక్షా క్షణాలు.

అనుకోని అవాంతరమంటే అప్పు పుట్టకపోవడం

అప్పుపుడితే అతనికీ పేకముక్కలకీ వియోగం కల్పించడం.

విధాతకైనా వశంకాదు.

శ్రీనివాసరావ్‌కి అడిగి నప్పుడల్లా అప్పిచ్చే అతి మంచి స్నేహితుడొక్కడే ఉన్నాడు. అతనే శ్రీనివాసరావ్‌కి ఆత్మీయుడూ, అప్తుడూ అవసర సమయాలలో అప్పుపెడుతూ, ఆపద్బాంధవుడిమల్లే ఆదుకునే ఆప్తమిత్రుడు హటాత్తుగా ఎక్కడికో వెళ్ళిపోయాడన్న దారుణవార్త విని-కలలలోనే జీవించే మనిషి వాస్తవాన్నెదుర్కోవలసి వచ్చినట్లుగా - నీటినుంచి బయటకు విసిరివేయబడిన చేపపిల్లలా గిలగిల లాడిపోయాడు శ్రీనివాసరావ్.

ఎన్ని సంవత్సరాలుగా నిత్యమూ క్లబ్బుకి వెళ్తున్నా - బ్యాంక్ కొనుక్కోకుండా కార్డ్సు టేబుల్ నందుకోడం అసాధ్యమని అతనికతి స్పష్టంగా తెలుసు. రూల్సు నతిక్రమించి అవమానంపొందడం అతని కెంతమాత్రమూ అంగీకారంకాదు. ప్రయోజన రహితంగా పరాభవాన్నిభరించ గలిగే ధైర్యం అతనిలో లేదు.

అయినవాళ్ళనీ కానివాళ్ళనీ కూడా అప్పు అడిగి చూసి-చిత్తుగా ఓడిపోయి-ఏమీ చేయలేక - చివరకు యింటికి వచ్చేశాడు శ్రీనివాసరావ్,

ఇల్లు-పేకాట హాలుకాదు, దీనికి కొంత దయా దాక్షిణ్యాలున్నాయి. క్లబ్బులాగా హృదయం లేనిదికాదు. ప్రవేశానికిరుసుము చెల్లించనవసరంలేదు. ఇంటి యజమాని శ్రీనివాసరావ్‌ని అద్దెకూడా అడగదు. అందుకే అది శ్రీనివాసరావ్ పాలిటి చలివేంద్రం వంటిది. ఉచితంగా ఉండనిచ్చే ముసాఫిర్ ఖానావంటిది.

ఇల్లు—శ్రీనివాసరావ్‌కి అన్నపూర్ణా నిలయంవంటిది కూడా. ఈ యింట్లో సాక్షాత్తూ అన్నపూర్ణ ఉంది. అతన్నిచూసి అడగకుండానే అదనూ ఆకలీ యెరిగి ఒక కబళంపెట్టే అన్నపూర్ణ ఉందక్కడ. ఏవేళ వచ్చినా యింత తిండి దక్కించుకో గలడక్కడ శ్రీనివాసరావ్. ఆ అన్నపూర్ణ పేరు గాయత్రి. ఆమె ఉన్నంతలో మంచి తిండి పెట్టాలనే ప్రయత్నిస్తుంది హృదయ పూర్వకంగా. కాన రుచికరమైన భోజనం ఎప్పుడోకాని అతనికి దొరకదు. అందు కతను విచారించడమూ జరుగదు.

వ్యసనంలో తల మునకలయ్యే శ్రీని వాసరావ్‌కి నిజజీవితంలోని చేదూ తీపీ యెలా తెలియవో, చిరకాలంగా సిగరెట్ల వెగటుతనానికి మాత్రమే అలవాటు పడి పోయిన అతనినోటికీ అలాగే రుచీపచీ తెలియవు.

రాత్రంతా కర్రకుర్చీలో కూర్చుని— ఆరడుగుల నేలచాలదూ విశ్రాంతి తీసుకుందుకూ, మేను వాల్చేందుకూ?

ఆ యింట్లో అదీ ఉచితంగానే లభిస్తుంది శ్రీనివాసరావ్‌కి.

హంసతూలికా తల్పాలతను కోరనూ

కోరడు. లభించనూ లభించవు. వెల్లలూడు చున్న గచ్చుమీద చిరుగుల చాపవేసుకుని పడుకుంటాడు. అయినా నిద్రపట్టేస్తుంది నిరాటంకంగా

ఆకలి రుచి తెలియదు, నిద్ర సుఖ మెరుగదు-అన్న లోకోక్తులకు చక్కని నిరూపకం శ్రీనివాసరావ్.

మగవాడిని అప్పుడప్పుడు వేధించే మరో సమస్య పురుషత్వం, శ్రీనివాస రావ్ పురుషత్వం హటాత్తుగా పడగెత్తితే ఉలుకూపలుకూ లేకుండా అతనికి లొంగి పోయేందుకాయింట్లో గాయత్రి ఎప్పుడూ సంసిద్ధంగానే ఉంటుంది.

శ్రీనివాసరావ్-అందుకే లక్కీ-ఫెలో.

అతని అదృష్టానికంతటికీ ఆధారం గాయత్రి.

నూటి కినూరుపాళ్లూ హిందూ గృహిణి ఆమె. సాంప్రదాయ నిర్వచనానికి అచ్చు గుద్దినట్లు సరిపోయే సాధ్వి.

కార్యేషుదాసి. శ్రీనివాసరావ్‌కి స్నానానికి నీళ్ళందించడం దగ్గరనుంచి సిగరెట్ నుసి దులిపేవరకూ ఏం చేయడానికైనా వెనుకాడదామె. క్షమయా ధరిత్రి. నిజం చెప్పాలంటే శ్రీనివాసరావ్ వంటి మనిషిని శ్రీనివాసరావే క్షమించదేమో! కాని — గాయత్రి అతన్నెప్పుడూ క్షమిస్తూనే ఉంటుంది. ఆమె క్షమ అనంతమూ అకళంకమూ. శయనేషు రంభ. శ్రీనివాస రావ్ కనీసం కలలో కూడా రంభను చూడలేదు. మరీ బలవంతపెట్టి రంభ ఎలా ఉంటుందో చెప్పితీరాలంటే ఎర్రగా ఆరీన్ రాణిలా ఉంటుంది కాబోలనేస్తాడు అతనికి చాలా విషయాలూ, ఆడవాళ్ళ అంద చందాలూ ఏమీ తెలియవు. మగవాడి నరాలు వేడిగా ఉన్నప్పుడు ఆడ దాని అందం చూడలేడు. ఆమె శరీరం మాత్రమే కనపడుతుంది. స్త్రీ సౌందర్యం ఆకళింపు చేసుకోవాలంటే మగవాడి శరీరమూ మనస్సూ ఉద్వేగోద్రేకాలకు వశమై ఉండే క్షణాలలో అసాధ్యం. తనువూ మనసూ శాంతంగా ఉండి - తీరికగా చూస్తేనే ఆడదాని అందమూ, ఆమె అంత

కొలా(లే)బరేషన్

బయోగ్రాఫరూ-డైరెక్టరూ అయిన హెరాల్డ్ నికల్సన్‌ని ఒక మహాను భావుడు ఇలాఅడిగేడు: "మీరూ, మీ భార్యా(నవలా రచయిత్రి Sack-Wille-West) కలిసి ఎప్పుడేనా కొలాబరేట్ చేసేరా?"

"వాయస్. మేమిద్దరు పిల్లల్నికన్నాం!" అని జవాబిచ్చేడు సర్ హెరాల్డ్.

ర్యమూ మగవాడికి అవగతం కాగలవు. దౌర్భాగ్యమేమిటంటే—నరాలలో సలపరింపు ఉదయి స్తేనేకాని మగవాడు ఆడదాని గురించి పట్టించుకోడు. తీరా ఆ సలపరింపు పనిచేయడం మొదలుపెట్టాక-ఆ క్షణాలలో ఆడదైనా గాడిదైనా ఒకటే అనేంత గ్రుడ్డితనమూ, చీకటి కోరికా అతన్ని ఆవహించుకుంటాయ్ కోరిక తీరాక ఆడదెలాగూ చింకి చాపలాగే కనిపిస్తుంది. ఈ బాధలన్నీ పడి ఆడదాన్ని అర్థం చేసుకోవడం దేనికిలే అని—స్త్రీ హృదయం అగాధమనీ, స్త్రీ అంటే చంచల అనీ, ఆడదంటే కడివెడు కన్నీళ్లూ, కాస్త జుత్తూ, ఓ యెముకా - యిలా అధ్వాన్నంగా వదిలేశారు ఆడదాన్ని మగ మహారాజులు, ఈ మాత్రమూ పట్టించుకొనే అవసరమూ ఓపికా లేవు శ్రీనివాసరావ్‌కి. కోరికయినా, స్త్రీ అయినా లభించనప్పుడే విలువలు తెలిసేది. స్త్రీ విషయంలో అటువంటి దుస్థితిని కలుగజేయకుండా శ్రీనివాసరావ్‌ని కాపాడింది గాయత్రి. అతనికి తెలిసినంత మేరకు -ఆడదంటే గాయత్రి. అప్సరసంటే అరకురాణి,

శ్రీనివాసరావ్‌కి యింట్లో సలహాల ప్రసక్తి కలగదు. క్లబ్బులో అయితే ఆల్‌కౌంట్ ఆడడమా, డ్రాప్ చేయడమా అని టు డు ఆర్ నాట్ టు డు అనే మీమాంసంలో పడటమూ, పక్కవాడి సలహా అడగడమూ జరుగుతూంటుంది కానీ యింట్లో అతని కటువంటి పరిస్థితి ఏనాడూ కలగలేదు. కనుక - గాయత్రి కరణేషు మంత్రి కాలేకపోయింది. సత్ప్రత్ని అయిన గాయత్రి - మహాదాత్తురాలో, మహా మంచి అమాయకురాలో కాని - యిన్నేళ్ళ దాంపత్య జీవితంలో ఒక్కసారీ భర్తని యిది కావాలనీ అడగలేదు, అది వద్దనీ అనలేదు. అతని ముందు నోరు విప్పిన సంఘటనలు దాదాపు లేవనే చెప్పాలి. అతని శక్తి తెలుసుకుని - తనకేమీ అడిగే అర్హత లేదనుకుందో, లేక తను కోరినా ఫలితం శూన్యమే ఔతుందనో ఆమె అతని ముందు మౌనానికే అలవాటుపడిపోయింది - రాతి దేముడిముందు మహా భక్తురాలిలా

అనంతమూ, అతి క్లిష్టమూ, కల్లోలమయమూ అయిన సంసార సాగరాన్ని తరించడానికి తరుణోపాయంగా ఆమెకు దొరికిన నౌక ఒక్కటే. అది-శ్రీనివాసరావ్ జేబు, చాలాసార్లు ఆ నౌకా, ఆ జేబూ చిల్లు పడుతూనే ఉంటాయ్.

మానవ జీవితపు మనుగడకి మూలాధారం ఆశాతంతువు. ఈ తంతువు తెగిపోయేది మృత్యువులోనే. అంతవరకూ సాగుతూనే ఉంటుంది ఆశాతంతువు. స్త్రీ జీవితమూ భవిష్యత్తూ, ఆశలూ, సర్వస్వమూ - సాంప్రదాయ ప్రకారం ముడిపడవలసింది భర్తతో.

దురదృష్టవశాత్తూగాయత్రి విషయంలో అలా జరుగలేదు. ప్రాణమున్న శ్రీనివాసరావ్ కంటె - ప్రాణంలేని ఆ జేబురే

మెదడూ

ప్రపంచం దేన్నయితే వ్యసనమని జూదమనీ పరిగణించిందో-అదే అతనికి తోచిన జీవనోపాధి

శ్రీనివాసరావ్‌కి జ్ఞానం తక్కువ వ్యసనమనేది పాకుడురాయనీ, ఊబి నిండిన గొయ్యి అనీ తెలియదతనికి

జీవితానికీ జూదానికీ తేడా కూడా తెలియదతనికి.

కాకపోతే జీవితంతో జూదమెందుకాడతాడు? సుఖ శాంతులను పణంగా ఎందుకు పెడతాడు?

ఈ క్షణాలలో....శ్రీనివాసరావ్ అమాంతం సగటుమనిషి ఐపోయాడు అతని ప్రమేయం అట్టే లేకుండానే.

సగటు మనిషి తను ఏడుస్తూ-ఎదుటి వాళ్ళ సుఖం వాంఛిస్తాడు.

శ్రీనివాసరావ్ అదే చేస్తున్నాడీ క్షణాలలో

కలలమనిషికి కరకు నిజం ఎదురైతే, సుఖజీవికి చేదు ఆలోచన ఎదురైతే పరిణామం కన్నీరు

శ్రీనివాసరావ్ అందుకే ఏడుస్తున్నాడు మామూలుగా అయితే మగవాడు కన్నీరు పెట్టకూడదు మగవాడి కన్నీటికి సానుభూతి దొరకదు.

శ్రీనివాసరావ్ కళ్ళముందు సినిమా రీలులా తిరుగుతున్నాయి దృశ్యాలు.

అతని మెదడు హటాత్తుగా మేలుకొంది.

ఆ దొరలబ్బాయి చిరుగు చెడ్డీ అబ్బాయిని విదిలించి కొడుతున్న దృశ్యం

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట సంభోగకాలమందు అకస్మాత్తుగా స్ఖలించి అసంతృప్తి చెందుట శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్యస్థంభన కల్గి హాయినిచ్చును. స్త్రీవికోరు ప్రతి పురుషుడు వాడతగినది. శ్వాస్తులు) ఉబ్బసము. (దమ్ము) బోదకాళ్ళు, ... చర్మవ్యాధులు, కడుపునెప్పి, చెవుడు, పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

శ్రీబాలాజీ వైద్యశాల, డా: పి.శివమహాదస్వామిదేవర

ట్రావెలర్సు బంగళారోడ్, తెనాలి (ఏ పి)

డై పోయాడు శ్రీనివాసరావ్. ఇద్దరు పిల్లలు పుట్టినా అతని జీవన విధానంలో కాని అలోచనా విధానంలో కాని కించిత్తయినా మలుపూ మార్పూ ఏర్పడలేదు. నిర్మొహమాటంగా నిజం చెప్పాలంటే ఆ పిల్లలను కన్నది గాయత్రి. అమ్మ అయ్యాక ఆమెలో మార్పు కలిగింది కానీ, తండ్రి అయినా శ్రీనివాసరావ్ ఏమీ మారలేదు. ప్రకృతి కానీ. గాయత్రి కానీ. పిల్లలుకానీ-అతని కటువంటి అవసరం కలిగించలేదు.

గాయత్రి-మనుపు ఒంటరి తనపు బద్ధకంతో యింట్లో బియ్యం వున్నా బద్ధకంగా అనిపిస్తే ఓ పూట వస్తుండటానికి వెనుకాడేదికాదు. పిల్లలకు కొంచం యీడు వచ్చాక ఇంట్లో గింజలు అప్పు తెచ్చి అయినా పొయ్యిరాజేసేది. వాళ్ళ ఆకలీ, అల్లరీ తీర్చడం మూలంగా ఆమెకు కొంత కాలక్షేపం కావడం మినహా ఆమెలోనూ పిల్లలు పెద్ద మార్పేమీ తీసుకు రాలేకపోయారు. ఏమార్పు గుర్తించలేని శ్రీనివాసరావ్ యిదీ గుర్తించలేదు.

మంచి అయినా చెడు అయినా అలవాటనేది మనిషిని మహా వేధిస్తుంది. విధి వక్రించడం కాకపోతే - నిశ్చింతగా పేకాటాడు కుంటూ ఉల్లాసంగా సిగరెట్ కాల్చుకుంటూ, ఉత్సాహంగా కబుర్లు చెప్పుకుంటూ అనందంగా క్లబ్బులో గడపవలసిన సమయంలో శ్రీనివాసరావ్ ఒంటరిగా యిరుకయిన గదిలో నీరసంగా నడుము వాల్చుకుని పడుండటమేమిటి? పడుకుని పడుకుని విసుగెత్తిందతనికి. పేకాటలో అయితే తేదీలు గడిచినా విసుగు రాదు. ఇంట్లో గడపడం అతనికి అతి కష్టం.

మెల్లగాలేచి కిటికీ దగ్గరకు చేరాడు.

శ్రీనివాసరావ్‌కి - చాలమంది సామాన్యులమల్లె ఊరికే రోడ్లవెంబడి తిరిగే అలవాటులేదు. అయితే క్లబ్బు లేకపోతే యిల్లు. ఆ రెండింటినీ కలిపే రోడ్లమినహా మిగిలిన దారులేనాడో మరచిపోయాడతను అప్పుపెట్టే ఆప్తమిత్రుడి యిల్లు క్లబ్బు పక్కనే. ఏమీ తోచని శ్రీనివాసరావ్ —— కిటికీదగ్గర నిలబడి బయటకు చూడ సాగాడు. ఆవతల సాయంత్రపు కాంతి సౌందర్యవంతం గానూ ఆరోగ్యకరం గానూ ఉంది. ఇంట్లో అప్పటికే చీకటి ముసురుకుంటూంది.

కొత్తగా వేసిన రోడ్డుమీద —— ఎవరో అబ్బాయి మూడుచక్రాల సైకిలు తొక్కుకుంటూ ఆడుకుంటున్నాడు.

ఎండలో ఆ సైకిలు ఎర్రగా మెరుస్తోంది.

దూరానికే కొత్తగా తళ తళ లాడుతూంది,

ముట్టుకుంటే మాసి పోతుందన్నట్లు మిలమిల లాడుతోంది.

సైకిలుమీది అబ్బాయి ముద్దుగాబొద్దుగా ఉన్నాడు. నిక్కరూ, స్పోర్ట్స్ బనీనూ వేసుకుని సీమదొరల చిన్నబ్బాయిలా

ఉన్నాడు.

ముఖం జొన్న ముక్కలా ఉంది.

మూతి చందమామలా ఉంది.

వొళ్ళు-ఉడికించి వొలిచిన బంగళా దుంపలా ఉంది.

అబ్బాయి-అచ్చంగా రాజకుమారుడిలా ఉన్నాడు.

రాజకుమారుడు గుర్రపు స్వారీ నేర్చు కుంటూంటే పక్కన పరుగెత్తే రౌతు కుర్రాడిలా, దొరలబ్బాయి సైకిలు తొక్కు తూంటే కొద్ది దూరంలో సమాంతరంగా అనుసరిస్తూ పరుగెడుతున్నాడు మరో కుర్రాడు-రాజకుమారుడి వయసు వాడు.

వాడేమీ బాగులేడు.

ఊచలలాటి కాళ్ళు, పుల్లలాటి చేతులు పీక్కుపోయిన ముఖం, రేగినజుత్తు దొర లబ్బాయిలా వీడికి వంకీలజుత్తు లేదు. బుర్ర మీద చిన్న కాకిపిల్ల గూడుంది.

ఓసారి సైకిలు తొక్కనిమ్మని దొర లబ్బాయిని వేడుకుంటున్నాడు, కాళ్ళా వేళ్ళా పడున్నాతుడు-చిరిగిపోయిన చెడ్డీ వేసుకున్న కుర్రాడు.

కనీసం ఓసారి ఆ సైకిలుని ముట్టు కుని తరించే అవకాశమైనా ప్రసాదించ మని పరిపరి విధాల ప్రాధేయ పడు తున్నాడు.

ఎగతాళిగా—పిల్ల పురుగుని విదిలించి నట్లు విదిలించేస్తున్నాడు రాజకుమారుడు.

'ఒక్కసారి.... ఒక్కసారి.... పో నీ... నన్ను తొయ్యనీ....' వేడుకుంటూనే ఉన్నాడు ముడ్డి మీద చిరిగిన చెడ్డీ వేసు కున్న చింపిరి జిత్తు కుర్రాడు. వినిపించు కోకుండా తూనీగ మల్లె మూడు చక్రాల సైకిలు మీద రివ్వున దూసుకు పోయాడు. దేవతల ముద్దు బిడ్డ వంటి దొరల కుర్రాడు.

ఏడుపు ముఖం వేసుకుని మిగిలి పోయాడు రెండో కుర్రాడు.

ఏడుస్తూంటే వాడసలు బాగులేడు.

వొంటినిండా దరిద్రం పూసుకుని-ఏడు స్తున్న ఆ కుర్రాడు - వికృతంగా నవ్వు తున్న దెయ్యపు పిల్లాడిలా ఉన్నాడు.

శ్రీనివాసరావ్ చూడలేక కళ్ళు మూసు కున్నాడు.

ఇక ఆ కిటికీ దగ్గర నిలబడలేక గది లోంచి బయటకు వచ్చాడు—వరండాలోకి. అది చిన్నవరండా అదే వంటిల్లు. శ్రీని వాసరావ్ గదిలో పడుకుంటే గాయత్రీ పిల్లలూ ఆ వరండానే నివాసంగా చేసు కుంటారు.

వరండాలో అడుగు పెట్టబోయి కూడా ద్వారాన్ని పట్టుకుని ఆగిపోయాడు శ్రీని వాసరావ్.

"నేను తాగను—" విసురుగా ఉంది పసివాడి కంఠం.

"నా బుజ్జివికదూ, తాగునాన్నా .. రేపు బిళ్ళలు కొనిపెడతాను" బ్రతిమాలుతోంది గాయత్రి.

"నాకక్కర లేదు పో" పూ రాము సాగిస్తున్నాడు బుజ్జి

అమ్మ అమృతమూర్తి. ఐశ్వర్య వంతుల పాపకైనా, పేదవాళ్ళ బిడ్డకయినా అమ్మ దగ్గర దొరికే ప్రేమలో అంత రాలుండవు. తల్లి ప్రేమలో ఎక్కువ లుండవు. ధనవంతురాలు తన బిడ్డ కందించే పాయసంలో ఎంత ఆప్యాయతా అభిమానమూ నింపి యిస్తుందో, పేద రాలు తన సంతానాని కందించే గంజి నీళ్ళ లోనూ అంత అనురాగమూ వాత్సల్యమూ రంగరించి అందిస్తుంది. ఎటొచ్చీ అది పాయసం, ఇది గంజి.

"నువ్వు పాలువెయ్య లేదు...నీళ్ళే."

"పోశానురా. తాగి చూసుకో."

"అబద్దాలు-" అల్లరి మానడం లేదు వాడు.

గాయత్రి అటువేపు తిరిగి ఉంది.

ఆమె తనను గమనించలేదని తెలిసి - అడుగు ముందుకు వేసి గ్లాసులోకి తొంగి చూశాడు శ్రీనివాసరావ్.

కనిపించిన దేమీ బాగులేదతని కళ్ళకి. నిజంగానే అవి పాలుకావు. కనీసం పాల నీళ్ళయినా కావు. నీళ్ళ పాలసలే కావు. ఐశ్వర్య వంతుల అబ్బాయి పాలు తాగాక—ఆ వెండిగ్లాసు కడిగి పోసే నీళ్ళు కూడా వీటికంటె నయంగా ఉంటా యేమో.

"నేను చూశానులే...నువ్వు పాలు పెయ్యలేదు. గంజి చుక్కలు పోశావు—" మెల్లగా అన్నాడు శ్రీనివాసరావ్ "మరిచి పోయి ఉంటావు."

వెనుదిరిగి చూసింది గాయత్రి.

శ్రీనివాసరావ్‌ని చూసి ఆశ్చర్య పడింది. ఇన్నేళ్ళ దాంపత్య జీవితంలో అతను యిటువంటి విషయాలలో కలుగ జేసుకోడం యిదే ప్రథమం.

కొన్ని క్షణాలవరకూ ఆమె ఏమీ అన లేక పోయింది.

"ఆ మూల చిన్న గ్లాసులో తెల్లగా అవేమిటి? పాలు కదూ?"

"పాలే... కాని . మీకు .. టీ కలప డానికి...." గొణిగింది గాయత్రి.

"నాకు టీ వొద్దు కానీ వాడికి పాలి చ్చెయి."

గాయత్రి-నమ్మకం చాలన్నట్లు-నిశ్చ లంగా ఉండిపోయింది

"నిజంగా నా కిప్పుడు టీ అవసరం లేదు, పాలు వీడికిచ్చేయి."

అతని ఆజ్ఞను శిరసావహిస్తున్నట్లా పాలచుక్కలు రెండూ బుజ్జిగాడి నీళ్ళలో కలిపింది గాయత్రి

ఇంకా గ్లాసు తీసుకో లేదు వాడు.

ఎందుకో సందేహిస్తున్నాడు వాడు.

వాడి జీవితంలో ఈ మాత్రపు తెల్లని నీళ్ళను వాడు చూసి ఉండలేదు. పాలవలె ఉన్న నీళ్ళలా, తండ్రి అభిమానమూ వాడికి కొత్తగా అనిపించి—ఆ విశ్వాసంలోనూ, అనుమా నంలోనూ కొట్టుమిట్టాడుతున్నట్లు వాడి అమాయక నేత్రాలు మౌనంగా భాష్యం చెప్తున్నయ్

"తాగెయ్. నీకు బిళ్ళలు కొంటాను."
అని—అక్కడ నిలువలేక గదిలోకి వచ్చే శాడు శ్రీనివాసరావ్.

ఎప్పుడొచ్చాడో యేమో - ఆ గదిలో నేలమీద పడుకుని-నిశ్శబ్దంగా కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నాడు-చిరుగులచెడ్డీ కుర్రాడు.

ఎందుకని అడగడానికి ధైర్యం చాల లేదు శ్రీనివాసరావ్‌కి.

అసమర్ధుడిలా కళ్లు మూసుకుని కూర్చుండిపోయాడు - వాస్తవాన్ని, చూడ డమూ, జీర్ణం చేసుకుని భరించడమూ తన తరం కానట్లు.

మనిషి మెదడు ఒక విధంగా కత్తి వంటిది.

వాడుకలేక తుప్పుపట్టినా - సహజ లక్ష ణాన్ని పూర్తిగా పోగొట్టుకోదు

మనిషి-జంతువుకంటె ఆధికుడు

తిన్నతిండిని మాత్రమే నెమరువేసుకో గలదు పశువు.

జరిగిన సంఘటనలనూ, భూతకాలాన్నీ ఆలోచనలముందు ప్రతిష్టించుకో గలిగే శక్తి మానవ మస్తిష్కానికుంది ఇది వరమూ, శాపమూ గూడా. జీవితం లాగే యిది కూడా మనిషి ననుసరించి అతని పాలిట వరమో శాపమో అవుతూ ఉం టుంది.

అయిష్టమైన దృశ్యాన్ని చూడకుండా కళ్ళు మూసుకోగలడు మనిషి. కారణం-భగవంతుడు మనిషికి కన్నులతోపాటు వాటికి రెప్పలూ యిచ్చాడు కనుక. మన సుకే ఆలోచనలకీ మూతల నివ్వలేదు నిర్దయుడైన దేముడు. శ్రీనివాసరావ్ కూడా ఓ మనిషి. ఆ మనిషిలోనూ స్పం దించే హృదయముంది, ఇన్నాళ్లుగా నివురు కప్పిన నిప్పులా ఉండిపోయిన అతని హృదయం-యీ క్షణాలలో ఉన్నట్లుండి బయటపడి అతన్ని దహింప సాగింది. అతని బాధ-కన్నీళ్ళుగా ప్రవహిస్తోంది.

ప్రపంచంలోని కోటానుకోట్ల మనుష లలో ఏ వొక్కడూ సగటుమనిషి కాడు. కాని-విచిత్ర మేమిటంటే ప్రతి వొక్కడూ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు-క్షణికంగా అయినా సగటుమనిషి కాకుండా ఉండ లేడు. ఈ క్షణాలలో శ్రీనివాసరావ్ సగటు మనిషి కాసాగాడు.

ఆతను ఆలోచించలేదు - జ్ఞాపకాలు తెచ్చుకోగలగడం మాత్రం యింకా మరిచి పోలేదు వయసు-వృద్ధాప్యం వెన్నుతట్టి పలకరించవలసినంతగా పెరగలేదు ఇంకా కౌమారపు హద్దులలోనే చరిస్తూంది శ్రీనివాసరావ్ వయసు. అందు చేతనే బాల్యస్మృతులు మెదడు పొరలమీద గాఢంగానే ప్రతి బింబిస్తూన్నయ్.

ఇందాక చూపిన సీమదొరల చిన్న బ్బాయికంటె కూడా శ్రీమంతంగానే పెరి గాడు శ్రీనివాసరావ్. అప్పు డతను శ్రీను బాబు, చినబాబు. అమ్మవడి-నాన్న తొడ-తప్పితే నౌకర్ల భుజాలు ...వాటి మీదే తప్ప నేలమీద పెరగలేదు చిన బాబు. అతని పాలకోసమని ప్రత్యేకంగా రెం

దావులను పోషించేవాడు మానాపురం జమీందారు. చిన బాబు ఆడుకుందుకు విదేశీ ఆటబొమ్మలు. అవన్నీ రెండు గదుల నిండుగా ఉండేవి. షికారు వెళ్ళేందుకు- ప్రత్యేకంగా జపాన్‌నుంచి ఎర్ర బేబీ కారు. కాలితో తొక్కే శ్రమపడే అవసరమే ఉండేది కాదు

కొంతవయసు వచ్చేవరకూ అంత శ్రీమంతంగా పెరిగాడు శ్రీనిరాసరావ్.

ఐశ్వర్యం-హారతి కర్పూరం వంటిది హరించుకు పోయేవరకూ సువాసనలు కురిపిస్తూ ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. అంతా అయిపోయాక మిగిలేది - మచ్చ. బళ్ళు ఓడలు కావడం కష్టమేమో కాని - ఓడలు బళ్ళుకావడం అతిసులభం. విధి ఆడే ఆటలు అప్పుడప్పుడు అతిక్రూరంగా ఉంటాయ్- పసివాళ్ళు తూనీగల రెక్కలుకట్టి హింసించి వినోదించేటట్లు

లేమికీ కలిమికీ మధ్య అంతరం అగాధం, కలిమికీ లేమికీ నడుమ సరిహద్దు సన్నని గీత మాత్రమే.

ఛట్టమెుచ్చి సిరికొట్టుకు పోయింది.

అప్పులు ఆస్తిని తెగమింగాయి.

కట్టు బట్టలతో మిగిలాడు శ్రీనివాసరావ్. అతనితోపాటు అర్ధాంగి. చెడి బ్రతకడం సులభం కానీ బ్రతికి చెడటం బహుదుర్భరం. ఆనాటి ఐశ్వర్యం ఏమీ మిగలకపోయినా అహంభావమూ అభిజాత్యమూ అతన్ని వదలలేదు——యింగువ తీసివేసినా ఆ గుడ్డ వాసనలు వదలనట్లు.

ఎవరో జాలిపడి బ్రతుకుతెరవు చూపబోయారు.

స్వీకరించేందుకు అహంభావం అడ్డుపడింది. తన మోచేతి నీళ్ళు తాగి బ్రతికిన మనిషి దయ చూపితే స్వీకరించడం ఎంత కష్టం!

బ్రతుకుపోయినా పటువు పోకూడదని విశ్వసించే ఐశ్వర్యవంతుడు - పూలమ్మిన చోట-కట్టెలమ్మలేక-తన ముఖం తెలియని పరాయి ప్రదేశానికి చేరుకున్నాడు,

కొత్త మనుషులు

కొత్త చోటు-విలువ నీడలేదు

బ్రతుక్కే మదుపూ మార్గమూ ఏమిటి?

కష్టమంటే యెరుగని శ్రీనివాసరావ్‌కి కష్టపడి సంపాదించడంలో నమ్మకం కలగలేదు ఐశ్వర్యం అంచెలంచెలుగా వచ్చేది కాదనీ, కష్టపడే వాడికి మిగిలేది కష్టమే అనీ అతని ప్రగాఢ విశ్వాసం. దయామయుడు చూపిన బ్రతుకు తెరవును తిరస్కరించడానికిది కూడా కారణమే అని శ్రీనివాసరావ్ అంతరాత్మకీ తెలిసిన వెగటు నిజం సుకుమారంగాపుట్టి అలాగే పెరిగాడతను

శ్రీనివాసరావ్ జీవితం ప్రారంభించాడు.

మదుపు-మాంగల్యమైంది. గాయత్రి మెడలో పసుపుకొమ్ము వెలసింది.

మార్గం-కల్లుబ్బు.

వృత్తి-పేకాట.

పరికరాలు - పేకముక్కలూ, కొంచం

మెదడూ.

ప్రపంచం దేన్నయితే వ్యసనమని జూదమనీ పరిగణించిందో-అదే అతనికి తోచిన జీవనోపాధి.

శ్రీనివాసరావ్‌కి జ్ఞానం తక్కువ. వ్యసనమనేది పాకుడురాయనీ, ఊబి నిండిన గొయ్యి అనీ తెలియదతనికి.

జీవితానికీ జూదానికీ తేడా కూడా తెలియదతనికి.

కాకపోతే జీవితంతో జూదమెందుకాడతాడు? సుఖ శాంతులను పణంగా ఎందుకు పెడతాడు?

ఈ క్షణాలలో....శ్రీనివాసరావ్ అమాంతం సగటుమనిషి ఐపోయాడు అతని ప్రమేయం అట్టే లేకుండానే.

సగటు మనిషి తను ఏడుస్తూ-ఎదుటి వాళ్ళ సుఖం వాంఛిస్తాడు.

శ్రీనివాసరావ్ అదే చేస్తున్నాడీ క్షణాలలో.

కలిలమనిషికి కరకు నిజం ఎదురైతే; సుఖజీవికి చేదు ఆలోచన ఎదురైతే.... పరిణామం కన్నీరు.

శ్రీనివాసరావ్ అందుకే ఏడుస్తున్నాడు. మామూలుగా అయితే మగవాడు కన్నీరు పెట్టకూడదు మగవాడి కన్నీటికి సానుభూతి దొరకదు.

శ్రీనివాసరావ్ కళ్ళముందు సినిమా రీలులా తిరుగుతున్నాయి దృశ్యాలు.

అతని మెదడు హఠాత్తుగా మేలుకొంది.

ఆ దొరలబ్బాయి చిరుగు చెడ్డీ అబ్బాయిని విదిలించి కొడుతున్న దృశ్యం

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట. సంభోగకాలమందు అకస్మాత్తుగా స్ఖలించి అసంతృప్తి చెందుట శుక్లనష్టము, నపుంసకత్వము, (ఒకే డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్యస్థంభన కల్గి హాయినిచ్చును. స్త్రీవికోరు ప్రతి పురుషుడు వాడతగినది. స్వస్తులు) ఉబ్బసము. (దమ్ము) బోదకాళ్ళు, చర్మవ్యాధులు, కడుపునెప్పి, చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా: పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్సు బంగళారోడ్, తెనాలి. (ఎ. పి.)

అతని మనోనేత్రంముందు చెరగకుండా నిలచిపోతూంది.

బుజ్జిగాడికి పాలు వేయకుండా గంజి చుక్కలు రాల్చి నీళ్ళరంగు మార్చి— పాలగా భ్రమింపజేసి తాగించడానికి ప్రయత్నించడం ఆ గ్లాసు .... అవన్నీ అతని కళ్ళముందు చెరగని. చెదరని చిత్రాలయ్యాయి.

తను ఎలా పెరిగాడో మరచిపోలేక పోతున్నాడు.

తని తండ్రి తననెలా పెంచాడో, తను తన బిడ్డలనెలా పెంచుతున్నాడో—

రెండింటినీ పోల్చి చూడకుండా ఉండలేకపోతున్నాడు శ్రీనివాసరావ్

ఇవన్నీ చూస్తూ నీళ్ళు కార్చకుండా ఉండలేకపోతున్నాయతని కళ్ళు.

ఇంతవరకూ శూన్యంగా ఉన్న హృదయంలో పశ్చాత్తాపం పొంగి పొరలుతూంది. క్షణక్షణానికి అది దావానలంలా వ్యాపిస్తూ హృదయాంతరాలని దహిస్తోంది. ఆవేదన భరించలేక ఏడుస్తున్నాడు శ్రీనివాసరావ్

పశ్చాత్తాపం పరిపరి విధాల శిక్షిస్తోందతన్ని.

సుకుమారుడు - ఒక్కసారిగా అంత శిక్ష భరించడం చాతకాక తల్లడిల్లిపోతున్నాడు.

అవ్యక్తమైన ఆరాటంతో కొట్టుమిట్టాడుతున్నాడు శ్రీనివాసరావ్.

చేసినదానికి నిష్కృతి కోరుకుంటున్నాడు.

గడచిపోయిన గతం తిరిగిరావాలని పేరాశకు పోతున్నాడు పిచ్చిగా, దారితప్పిన బాటసారిలా వ్యధచెందుతున్నాడు.

"బిళ్ళలు కొంటావా?" బితుకు బితుకుమంటూనే అడిగాడు బుజ్జి తండ్రికి బారెడు దూరంలో నిలబడి.

శ్రీనివాసరావ్‌కి తెలుసు. తనకీ వాడికీ యింతకాలమూ అంతదూరమని. తను— తండ్రి తొడమీద కూర్చుని ముద్దులు కుడవడం కళ్ళముందు మెదిలింది

"బుజ్జి—" అంటూ వాడిని వడిలోకి లాక్కున్నాడు.

శ్రీనివాసరావ్ కన్నీరాగలేదు.

కన్నీటి పొరలలోంచి చిరిగిన చెడ్డీ సీమదొరల చిన్నబ్బాయి ఎర్ర సైకిలూ, తను చిన్నప్పుడు తిరిగిన ఎర్రకారూ కనిపిస్తూనే ఉన్నాయి. హటాత్తుగా వాడిని లేపి రెండవ తొడమీద కూర్చోబెట్టుకున్నాడు.

"కొత్త సైకిలు " నిద్రలో మళ్లె కలవరిస్తున్నాడు వాడు.

"బిళ్ళలు . " గునుస్తున్నాడు బుజ్జి.

భోరున ఏడ్చేశాడు శ్రీనివాసరావ్— కన్నీటితోనే పాప ప్రక్షాళన చేసుకోదలచినట్లు.

ఏం జరిగిందో అని కంగారుగా పరుగెత్తి వచ్చిందక్కడకి గాయత్రి.

ఆ దృశ్యం ఆమెకు ఏమీ అర్థం కాలేదు.

మేలుకునే కల కంటున్నట్లు బొమ్మలా నిలబడిపోయింది.

"ఇలారా గాయత్రీ. నా దగ్గరగా రా. మీరంతా నన్ను క్షమించాలి, నేను పాపాత్ముణ్ని....మీ అందరికీ ఎంతో ద్రోహం చేసాను. ఒక్కసారి మీరు నన్ను క్షమించక పోతే నేను బతకలేను గాయత్రీ."

కలవరిస్తున్నట్లు అంటున్నాడు శ్రీనివాసరావ్.

గాయత్రికంతా అయోమయంగా ఉంది, మెల్లగా శ్రీనివాసరావ్‌ని చేరుకుంది తడబడుతున్న అడుగులతో. ముగ్గురినీ దరి జేర్చుకుని దుఃఖించసాగాడు శ్రీనివాసరావ్.

* * *

ఎక్కవలసిన రైలు జీవితకాలం ఆలస్యమైతే ఫలితం నిరీక్షణ. నిరీక్షణలో ఆశ ఉంటుంది కనుక హాయి ఉంటుంది

ఎక్కవలసిన రైలు — జీవితకాలం ముందయితే చాలా బాధాకరం, వెళ్ళిపోయిన రైలు - పశ్చాత్తాపానికి హేతువౌతుంది, పశ్చాత్తాపంలో దుఃఖమే కాని సుఖం శూన్యం.

శ్రీనివాసరావ్ దుఃఖానికి పశ్చాత్తాపమే కారణం. ఇది అతని శేష జీవితమంతా మిగిలే ఉంటుంది. తానెక్కవలసిన రైలు జీవితకాలం ముందుగా వెళ్ళిపోయిందని అతనికి ఆలస్యంగా తెలిసివచ్చింది.

మనిషి-నిరీక్షణలో సుఖం వెదుక్కోగలడు కానీ పశ్చాత్తాపంలోని దుఃఖం నుంచి తప్పించుకోలేడు,

కనుక-జీవితారంభంలోనేఎక్కవలసిన రైలేదో సరిగ్గా చూసుకుని మరీ ఎక్కడం మంచిది.

లేకపోతే ఫలితం-మరో శ్రీనివాసరావ్

తస్మాత్ జాగ్రత్త *

తెర వెనక భాగోతం

'గో నేకెడ్ ఇన్ ది వరల్డ్'(ప్రపంచములో నగ్నంగా పో!) అనే సినిమాలో జినాలోలా బ్రిగిడా ధరించడానికి డిజైనర్ హెలెన్‌రోజ్ 25 కల్పనాత్మకమైన కాస్ట్యూమ్స్ సృష్టించింది.

"ఇద్దరి ఆత్మీయ గాథ' గా వర్ణించబడే 'ది రేట్ రేస్' కథని తెరమీద కెక్కించడానికి 1093 మంది అవసరమయ్యారు

'ది అలామో' సినిమాతీసినప్పుడు-అసలుముట్టడిలో ఇరుపక్షాలవాళ్లు తినే దానికన్నా ఎక్కువ తినబడివదార్థాలు వడ్డించవల్సివచ్చింది. నటీనట వర్గం-సాంకేతిక సిబ్బంది 8 49 000 గుడ్లు తిన్నారు 5,10 000 కాఫీకప్పు తెగ రేసినారు

'ది మ్యూజిక్ మేన్' సినిమాలో "సెవన్‌టీసిక్స్ ట్రాంబోన్స్" అనేపాటకి అసలు ఉపయోగించినవి 200 ఇత్తడి వాయిద్యాలు